క్లుప్తంగా

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు 95 మంది ఎంపిక



జిల్లాస్థాయిలో బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

చోడవరం: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 95 మంది క్రీడాకారులు వివిధ విభాగాల నుంచి ఎంపికయ్యారని తైక్వాండో అసోషియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పల్లం మురళీకృష్ణ మంగళవారం తెలిపారు. వీరంతా ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు అనకాపల్లిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పోటీ పడతారన్నారు. ఇటీవల గాజువాకలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లాల నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. చోడవరం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన ఉత్తమ క్రీడాకారులు ఎక్కువ మంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని మురళీకృష్ణ చెప్పారు.

మండల పరిషత్ పాలకవర్గం ఆత్మీయ సమావేశం



ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ, ఎంపీటీసీలు

రావికమతం: మండల పరిషత్ పాలకవర్గ సభ్యులు కళ్యాణపులోవ గ్రామంలో మంగళవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం ఆ గ్రామం చేరుకుని అక్కడ కొలువై ఉన్న కళ్యాణ పోతురాజుబాబును దర్శించుకున్నారు. అనంతరం పర్యాటక ప్రాంతంగా పేరొందిన కళ్యాణపులోవ రిజర్వాయర్ వద్ద మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. ఎంపీపీ పైల రాజు, వైస్ ఎంపీపీ దంట్ల వెంకట రమణ, మత్స భవానీప్రసాద్ ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అదరగొట్టిన ధీరజ్



ధీరజ్‌ను అభినందిస్తున్న నటి ఇంద్రజ

నర్సీపట్నం: శ్రీదేవి డ్రామా కంపెనీ కార్యక్రమంలో పాడుతా తీయగా విన్నర్, సూపర్ సింగర్ ధీరజ్ గానంతో అలరించాడు. నర్సీపట్నానికి చెందిన సూపర్ సింగర్ ధీరజ్ శ్రీదేవి డ్రామా కంపెనీ కార్యక్రమంలో పాటలను ఆలపించేందుకు అవకాశం లభించింది. ధీరజ్ తనకు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని ఆరు పాటలు ఆలపించి అలరించాడు. జడ్జిగా వ్యవహరిస్తున్న ప్రముఖ సినీ నటి ఇంద్రజ, యాంకర్ రష్మీగౌతమ్ ధీరజ్‌ను అభినందించారు. శ్రీదేవి డ్రామా కంపెనీలో తమ కుమారుడు ధీరజ్ పాల్గొనడం గొప్ప అనుభూతి అని ధీరజ్ తల్లిదండ్రులు రాజేష్, రాణి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

విరగకాచిన మినప పంట



గొలుగొండ: ఖరీఫ్ అనంతరం రైతులు వేసిన మినప పంట కళకళలాడుతోంది. మండలంలో ఈ ఏడాది సుమారుగా 900 ఎకరాల్లో ఈ సాగు జరుగుతోంది. విప్పలపాలెం, దారగెడ్డ, బోరింగెడ్డ ఆయకట్టు పరిధిలో ఖరీఫ్ కోతల అనంతరం రైతులు ఈ పంట వేశారు. ప్రస్తుతం పూతదశలో ఉండటంతో రైతులు పురుగుమందులు పిచికారి చేసే పనులు చేస్తున్నారు. ఈ పంట ఎకరంకు కనీసం పదివేల వరకు ఆదాయం వస్తుందని రైతులు ఆశిస్తున్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

మాకవరపాలెం: మండలంలోని కొండలఅగ్రహారం సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీనిపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్‌ఐ రామకృష్ణారావు చెప్పారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సిఉందన్నారు.

నేడు జాతీయ ఓటరు దినోత్సవం

మాడుగుల: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం జరగనుందని తహశీల్దార్ పీవీ రత్నం తెలిపారు. మండల స్థాయి అధికారులు, కళాశాల విద్యార్థులతో మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం, అనంతరం బస్టాండ్‌లో మానవహారం ఉంటుందన్నారు.

మహిళల పాత్ర ఉన్నతమైనది



గర్నికం ర్యాలీలో పాల్గొన్న కేజీబీవీ విద్యార్థినులు, అధికారులు



నాతవరం ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారులు ప్రసన్న, రాజేష్‌నాయుడు, విద్యార్థినులు

నాతవరం: సమాజంలో మహిళల పాత్ర ఎంతో ఉన్నతమైనదని నాతవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రసన్న ఎం, రాజేష్‌నాయుడు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మెయిన్‌రోడ్డు మీదుగా ప్రధాన కూడలి వరకు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి పద్మప్రియ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, వైద్య సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు,

బాలికా దినోత్సవ ర్యాలీ

రావికమతం: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గర్నికం గ్రామంలో కేజీబీవీ విద్యార్థినులు, మండల అధికారులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్న బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామి, ఐసీడీఎస్, ఆరోగ్య సిబ్బంది రజని, వెంకట్రావు, రాజేశ్వరి పాల్గొన్నారు.

రోలుగుంటలో..

రోలుగుంట: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంగన్‌వాడీ వర్కర్లు, కేజీబీవీ విద్యార్థులతో మంగళవారం సూపర్‌వైజర్ పెట్ల సత్యవతి జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులతో స్థానిక కేజీబీవీ నుంచి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.

నర్సీపట్నం: సమాజంలో బాలికల సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆర్డీవో హెచ్‌వీ జయరాం అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్డీవో అధ్యక్షతన పీసీపీఎన్‌డీటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణకు ప్రభుత్వం మండల, డివిజన్, జిల్లాస్థాయిలో పీసీపీఎన్‌డీటీ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. కమిటీ సభ్యులు పిండ నిర్ధారణ పరీక్షలు జరగకుండా సమర్థవంతంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలికలను ప్రోత్సహించాలి

కె.కోటపాడు : బాలికలను అన్ని విధాలుగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంపీడీవో శచీదేవి, కె.కోటపాడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి మంగతాయారు అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మూడురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఈవో ఆర్డీ ప్రసాద్, వెలుగు ఏపీఎం వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

మాకవరపాలెం: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సీడీపీవో సుజాత అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అచ్యుతరామయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సత్యవతి, సూర్యప్రభ పాల్గొన్నారు.



కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో హెచ్‌వీ జయరాం

వేములపూడి కేజీబీవీలో

నర్సీపట్నం:ఆడపిల్లలను చిన్నచూపు చూడవద్దని ఐసీడీఎస్ ఏసీడీపీవో కె.గౌరీ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా వేములపూడి కేజీబీవీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులనుద్దేశించి గౌరీ మాట్లాడుతూ భ్రూణ హత్యలకు పాల్పడటం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతిగృహంలో..

నర్సీపట్నం:స్థానిక అబిద్‌సెంటర్‌లోని ఎస్సీ బాలికల వసతిగృహంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నర్సీపట్నం శాఖ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మీకాంత్, సెక్రటరీ డాక్టర్ హనుతేజ, ట్రెజరర్ డాక్టర్ గౌతమి, వార్డెన్ జి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర



పంచాయతీ కార్యదర్శుల యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులే కీలక పాత్ర పోషించాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ మేరకు దేవరాపల్లి మండల పంచాయితీ కార్యదర్శులు, యూనియన్ సభ్యులు తారువలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శుల యూనియన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వీధులను పంచాయతీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైనేజీల్లో ఎప్పటికప్పుడు పూడికలు తీయించి, పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఇంటి పన్ను బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, కొత్త ఇళ్లకు ఇంటి పన్ను విధించాలని సూచించారు. స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీడీవో సీహెచ్ సుబ్బలక్ష్మి, ఈవోపీఆర్డీ కె.ఉషశ్రీ, సూపరింటెండెంట్ జీవీ రమణ, దేవరాపల్లి మండల పంచాయితీ కార్యదర్శుల యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎల్. లింగన్న, అధ్యక్షురాలు జి. సంతోషి నళిని, ఉపాధ్యక్షుడు టి. పవన్, సెక్రటరీ పి. అప్పలనాయుడు, ట్రెజరర్ కె. సుధాకర్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘బాదనపాడు భూములను సర్వే చేయిస్తాం’

రావికమతం: బాదనపాడు సర్వే నంబర్ 40లో చరణ్ గ్రూప్ భూములు, మూడు రోజులుగా దీక్షలు చేస్తున్న రైతుల భూములను రెండు రోజుల్లో సర్వే చేసేందుకు నిర్ణయించారు. చరణ్‌గ్రూప్ తమ భూములను ఆక్రమించుకుని కంచె వేసిందని ఆ గ్రామ రైతులు పిల్లా అచ్చారావు కుమారులు, కుమార్తెలు మూడు రోజులుగా దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై పత్రికల్లో వార్తలు రావడంతో రెవెన్యూ అధికారులు, కొత్తకోట పోలీసులు జోక్యం చేసుకుని న్యాయం చేస్తామని దీక్షలు విరమించాలని రైతులకు సూచించారు. మంగళవారం కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ రైతుల వద్దకు వచ్చి రెండు రోజుల్లో మొత్తం భూములు సర్వే చేయించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. వృద్ధుల ఆరోగ్యం విషమిస్తున్న దృష్ట్యా సహకరించాలని కోరగా రైతులు సమ్మతించారు. తమకు న్యాయం జరగకుంటే చావులే గతి అని.. న్యాయం జరగకుంటే మళ్లీ దీక్షలు చేస్తామని వారు సీఐ వద్ద ఆవేదన చెందారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం




వెంకటాపురంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గణేష్

మాకవరపాలెం: గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. మండలంలోని జి.వెంకటాపురంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం సమస్యలను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీల సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఇళ్లపై నుంచి వెళుతున్న విద్యుత్ వైర్లు, జగనన్న కాలనీలో పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను మార్పు చేయాలని కోరారు. సత్వరం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు చిటికెల రమణ, గోవిందరావు, నాయకులు భద్రాచలం , యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, స్థానిక నాయకులు గంగరాజు, గోవింద, రమేష్, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం

నర్సీపట్నం: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 27న నర్సీపట్నం ఎస్‌ఈబీ స్టేషన్‌లో వేలం నిర్వహిస్తున్నామని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అనకాపల్లి సూపరింటెండెంట్ రవికుమార్ పర్యవేక్షణలో వేలం జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా రూ.5 వేలు అడ్వాన్స్ చెల్లించి, టోకెన్ తీసుకోవాలన్నారు. వేలంలో వాహనాలు పొందలేని వారికి అడ్వాన్స్ తిరిగి వెంటనే చెల్లిస్తామన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన



ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రావికమతం: మండల ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం ఆందోళన చేశారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను తక్షణం పరిష్కరించాలని.. జీతాలు పెంచాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, సత్యవేణి, భారతి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం ఐసీడీఎస్, ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీవో జయరాంకు వినతిపత్రాలు అందజేశారు. అంగన్‌వాడీల కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ల నాయకులు అప్పలరాజు, సామ్రాజ్యం పాల్గొన్నారు.

ఘనంగా పెదనందిపల్లి సత్యదేవుని తీర్థం



ఆలయ పరిసరాల్లో భక్తజనం తాకిడి

దేవరాపల్లి: పెదనందిపల్లి శ్రీ విజయ వెంకట సత్యనారాయణ స్వామి తీర్థ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ తీర్థ మహోత్సవాన్ని పెదనందిపల్లి, చిననందిపల్లి, చేనులపాలెం, తారువా, తిమిరాం, మారేపల్లి, ఎం. అలమండ తదితర గ్రామాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తొలిరోజు మంగళవారం ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వేలాదిగా భక్త జనం తరలివచ్చి సత్యనారాయణ మూర్తి స్వామి దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా స్థానిక ఎస్‌ఐ డి.నాగేంద్ర భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎక్కడికక్కడ వాహనాల పార్కింగ్‌లను ఏర్పాటు చేశారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు మరిడిమాంబ ఆలయ పున:ప్రతిష్ఠ

మాడుగుల రూరల్: కేజేపురం పాలగెడ్డ వద్ద మరిడిమాంబ ఆలయ పున:ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వేగి గాంధీ మంగళవారం తెలిపారు. పాత ఆలయం స్థానంలో కొత్తగా ఆలయం నిర్మించారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ఆలయం వద్ద శివపార్వతుల కల్యాణం, గణపతి పూజ, హోమాది కార్యక్రమాలు విజయనగరానికి చెందిన వేద పండితుల సారధ్యంలో నిర్వహిస్తారన్నారు. అలాగే ఈ నెల 26వ తేదీన పసిడికుండ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆలయం ఎదురుగా వున్న పోతురాజుబాబు విగ్రహం ప్రారంభం వంటి కార్యక్రమాలు ఎర్పాటు చేస్తున్నారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడితో పాటు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ ఏమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు హాజరు కానున్నారన్నారు.

మోదకొండమ్మ ఆలయంలో కుంకుమ పూజలు

మాడుగుల: ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. తెల్లవారి నుండి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రసాదాలతో పాటు తాగునీరు అందజేశారు. చుట్టు పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.

జైతవరం ఎడ్ల పందాల విజేత కేజేపురం

చీడికాడ: జైతవరంలో తాళ్లమాంబ తీర్థ మహోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీల్లో కేజే పురానికి చెందిన కొయిలాడ మోహన్ బండి ప్రథమ స్థానంలో నిలవగా తరువాతి స్థానాల్లో గండి కాసులనాయుడు (కేఎల్‌బీపట్నం), అర్జునగిరికి చెందిన మరిడిమాంబ బండి, బండారు చరణ్ హర్షి, (కేఎల్‌బీపట్నం) శ్రీ పైడితల్లమ్మతల్లి(లెక్కలవానిపాలెం), మజ్జి రాజేష్ (చుక్కపల్లి), కొయిలాడ మోహన్ (కేజేపురం) బండ్లు నిలిచాయి. వీరికి ఉత్సవ కమిటీ నేతలు కోడూరి శేఖర్, గౌరీశంకర్, లక్ష్మీనాయుడు, ఈర్లె చైతన్య, పైల ముత్యాలనాయుడు బహుమతి నగదును అందించారు.

ఎడ్ల బళ్ల పోటీలు నేడు

దేవరాపల్లి: మామిడిపల్లిలో మరిడిమాంబ తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లాస్థాయి ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ కర్రి సూరినాయుడు, ఎంపీటీసీ పంచాడ సింహాచలంనాయుడు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందే విజేతలకు 10వేలు, 8వేలు, 6వేలు, 4వేలు, 2వేలు వెయ్యి నగదు బహుమతులను అందిస్తామన్నారు. అదే విధంగా కబడ్డీ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ దాసరి సంతోషకుమార్ తెలిపారు. విజేతలకు 12వేలు, 9వేలు, 7వేలు, 5వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి రాక నేడు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: టీటీడీ ఛైర్మన్, రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి బుధవారం నర్సీపట్నం విచ్చేస్తున్నారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో మంగళవారం సమావేశమైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద బొడ్డేపల్లి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో సుబ్బారెడ్డి సమావేశమవుతారన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వచ్చే నెల 3న నాతవరం, 4న గొలుగొండ, 5న నర్సీపట్నం మున్సిపాలిటీ, 6న నర్సీపట్నం రూరల్, 7న మాకవరపాలెం మండలాల్లో సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, పార్టీ నాయకుడు పెట్ల భద్రాచలం పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారణ



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి

నాతవరం: ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చునని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, జ్యోతి అన్నారు. మండలంలోని డి.యర్రవరంలో మంగళవారం విద్యార్థులు, బాలింతలు, గర్భిణులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనత కారణంగా తరచు రోగాలు వ్యాపిస్తాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకున్నట్లతే రక్తహీనత లేకుండా ఉంటుందన్నారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించాలన్నారు. గతంతో పోల్చుకుంటే అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.యర్రవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆకుల కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ ద్వారా అందరికీ తాగునీరు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు

చోడవరం: జల్‌జీవన్ మిషన్ ద్వారా అందరికీ తాగునీరు అందిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు చెప్పారు. చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, జల్‌జీవన్ మిషన్ టాటా కంపెనీ ప్రతినిధులతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ గాడి కాసు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కొన్ని గ్రామాల్లో జేజేఎం పథకం పనులు పెండింగ్‌లో ఉన్నాయని పలువురు సర్పంచ్‌లు ఈఈ దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే ప్రారంభిస్తామని, మోటారుబోర్లకు త్వరలోనే కరెంటు సరఫరా మీటర్లు కూడా బిగిస్తామని ఈఈ నాగేశ్వరరావు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శివకృష్ణ, ఏఈ కనకమ్మ, ఈవోపీఆర్‌డీ చైతన్య, మనోజ్‌కుమార్, పుల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

నాతవరం: ప్రభుత్వం నాడు-నేడు పథకంలో పాఠశాలలను అభివృద్ధి చేస్తే.. ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి గంగరాజు అన్నారు. మండలంలో సరుగుడు పంచాయతీ శివారు మాసంపల్లి గ్రామంలో పాఠశాల విద్యా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆశీస్సులతో ఈ గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

26న మహలక్ష్మి.. ఎరుకలమ్మతల్లి ఆలయాల ప్రారంభం

మాడుగుల రూరల్: కేజేపురం కాళ్ల వారి నూతి వద్ద నూతనంగా నిర్మించిన మహలక్ష్మి తల్లి, ఎరుకలమ్మ తల్లి అమ్మవార్ల నూతన ఆలయాలు ఈ నెల 26వ తేదీన ప్రారంభిస్తున్నట్లు అయా ఆలయాల కమిటీ ప్రతినిధులు మంగళవారం విడుదల చేసిన ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదే రోజు ఉదయం 10 గంటలకు అమ్మవారి పాదుకల ఆవిష్కరణ, అనంతరం ఆలయం వద్ద అన్న సమరాధన , ఎడ్ల పరుగుల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

టి. దీపంలో మృత్యుంజయ విగ్రహం ప్రతిష్ఠ

మాడుగుల రూరల్: కేజేపురం శివారు టి. దీపం గ్రామంలో మంగళవారం మృత్యుంజయ విగ్రహం (శివుని విగ్రహం) ప్రతిష్ఠించారు. ఈ గ్రామానికి చెందిన నందికోళ్ల చిలుకు, రమాబాయి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ విగ్రహం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో నందికోళ్ల దివాకర్, ఇతర కుటుంబ సభ్యులతో పాటు స్థానిక సర్పంచ్ జామి రమణబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.


రోగులు మెచ్చేలా వైద్యం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు : పీహెచ్‌సీలకు వచ్చే రోగులు సంతృప్తి చెందేలా వైద్య సిబ్బంది వైద్యం అందించాలని ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డి జగన్ మోహన్ అన్నారు. చౌడువాడ పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం ఆసుపత్రిలో ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నాడు-నేడు నిధులు రూ.కోటీ 60 లక్షలతో నిర్మాణం జరిపిన నూతన ఆసుపత్రి భవనాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో వైద్యాధికారులు నిర్మల, సుబ్రహ్మణ్యం, గొండుపాలెం సర్పంచ్ బండారు కనకమల్లీశ్వరి, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, ఎంహెచ్‌ఈవో కేవీ రాజశేఖర్ పాల్గొన్నారు.

సమన్వయంతో ప్లాస్టిక్ నిషేధం సాధ్యం



మాట్లాడుతున్న కొంతలం హెచ్‌ఎం అప్పారావు

రోలుగుంట: ప్లాస్టిక్ కోరల నుంచి బయటపడాలంటే అన్ని శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు భాగస్వామ్యం వహించాలని ఎంపీడీవో కె.ప్రభాకర్రావు, ఈవోపీఆర్డీవో మల్లికార్జునరావు, కొంతలం హెచ్‌ఎం బుద్దిగ అప్పారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే అంశంపై మండలంలో గల అన్ని శాఖల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అప్పారావు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.